వైయస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 జూన్ 2025

## బాల్య వివాహం చేయడం చట్ట రీత్యా నేరం..

రామాపురం, జూన్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిట్లూరు గ్రామంలోని హరిజనవాడ యందు బాల్య వివాహాలు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రవి మాట్లాడు తూ చిన్న వయస్సు లో వివాహం చేయడం చట్ట రీత్యా నేరం, అందుకు ప్రభుత్వం ద్వారా ఒక లక్ష జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ప్రతి ఒక్కరు తమ గుర్తుంచుకోవాలని ఆడవాళ్ళు కు 18సంవత్సరాలలోపు, మగ వారికి 21సంవత్సరాలలోపు వివాహం చేయరాద ని అలా చేసినట్లుయితే వారిలో శారీరక ఎదుగుదల ఉండదని, తద్వారా వారికి కలిగే సంతానం బల హీనంగా పుట్టడం, వ్యాధి నిరోధక శక్తీ తగ్గడం, అనేక రోగాలు బారిన పడటం వంటి జరుగుతయాని వివరించారు. చి ట్లూరు హరిజనవాడ యందు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో రెడ్స్ ఎన్ జి ఓ, ఎస్. వెంకటయ్య, సమతా ఎన్ జి ఓ అమృత, పంచాయతీ సెక్రటరీ జగదీశ్, గ్రామ సర్పంచ్ రామాంజులు, మహిళా పోలీస్ అధికారి మరియమ్మ పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..








కడప, జూన్ 12 ప్రభాతవార్త

యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారితే.. సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం అవుతుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం కడప శిల్పారామంలో కడప నగరపాలక సంస్థ, జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నగర ప్రజలు, అన్ని శాఖల అధికారులకు యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు హాజరై యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తిగా నింపారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప అదనపు మునిసిపల్ కమిషనర్ రాకేష్ చంద్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డిఎమ్ హెచ్ఓ డా.నాగరాజు, డిఎస్‌డిఓ జగన్నాథ రెడ్డి, ఆయుష్ నోడల్ అధికారులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో చార్జ్ షీట్

### రాత్రివేళ గస్తీ పక్కాగా ఉండాలి... జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి

రాజంపేట, జూన్ 11 ప్రభాతవార్త

కేసులు నమోదు చేయడమే కాదని అందుకు సంబంధించిన నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలనిజిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి ఆదేశించారు. విదేశీయులు వీసా సమయం ముగిచిన వెంటనే వారి దేశానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు. దర్యాప్తులో నాణ్యత పెంచాలని, శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. విదేశీయులు టూరిస్ట్ వీసా పైన జిల్లాలోకి ప్రవేశించి వీసా సమయం అయిపోయినా జిల్లాలో ఉండే వారిని గుర్తించి వారిని వారి దేశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాలు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు, గస్తీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని, స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో, స్తానిక పోలీసు అధికారులు, రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.





రాజంపేట సబ్ డివిజన్ నేర సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



బద్వేలు, జూన్ 12, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనా కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో ముందుకు సాగుతుందని ,స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ ప్రజల మన్ననలు పొందుతోంద న్నారు. వైసిపి హయాంలో అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ పాలన ఇలాగే సాగి అభివృద్ధి అంటే ఏంటో చంద్రబాబు చూపిస్తారన్నారు. అనంతరం కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహనాయుడు, రైస్ మిల్ ప్రసాద్, శివయ్య, స్వామి, జహంగీర్ భాష, బుజ్జి, సర్పంచ్ శ్రీను, వైస్ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త :



భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ నెల 12వ తేదీ గురువారం ఉదయం 9:30 కు అన్నిబీసెంట్ మున్సిపల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో స్త్రీ పురుషులకు జిల్లా స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా నలు మూలల నుండి 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి 100 మీ, 200 మీ, 400 మీ, 800 మీ, లాంగ్ జంప్, షార్ట్ పుట్ ఈవెంట్స్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి కరపత్రములు అందిం చారు. ఈ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఎం లోకేశ్వరరావు, జి సింహాచలం, పి మంజునాథ, బి యేసు వరప్రసాద్, కే మహేష్, బి మల్లికార్జున, ఆర్ ముని నరేంద్ర, డి నీలా మహేశ్వరి, ఎస్ స్నేహాలతో, నాగ నవీన వీరిని జూన్ నెల 14,15 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అమరావతిలో జరగబోయే ఏపీ స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరుపు ప్రాతినిథ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగేశ్వరరావు, ఖాదర్ రెడ్డి, కుమార్, దిలీప్, కోచ్ అనిల్ సహకరించారని వారందరికీ నిర్వాహకులు వై అహమర్ భాష కార్యదర్శి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

## కక్షపూరిత రాజకీయ పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం

పులివెందుల,జూన్ 12,ప్రభాత వార్త:



వినతులు స్వీకరిస్తున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయ పాలన చేస్తోంది అని,కేవలం ప్రతి పక్ష పార్టీ నాయకుల, కార్యకర్తలను బయపెట్టి ప్రభుత్వ లోపాలను ప్రజలకు తెలియకుండా కప్పి పెట్టే ప్రయత్నాలు చేస్తోంది అని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తల సమస్యల విన్న అనంతరం వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనగదొక్కే ప్రయత్నాలు చేస్తోంది అని తప్పు లేక పోయిన పోలీస్ లతో కేసులు పెట్టించి అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని కావున జాగ్రత్త గా ఉంటూ సమన్వయం పాటించాలి అని మూడు సంవత్సరాల పాలన తరువాత మన ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం అని అన్నారు. ప్రజల తరుపున ఎంత వరకైనా పోరాడటానికి సిద్దంగా ఉన్నామన్నారు. అనంతరం ఉదయం10 గంటల వరకు వివిధ సంఘాల నాయకులు ఎంపీ నీ కలిశారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ నేతలు అసోసియేషన్ కు ఎంపీ అందిస్తున్న ప్రోత్సహానికీ ఆయనను సాలువ కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు తాళాలు వేసి గ్రామస్తుల నిరసన

ఒంటిమిట్ట జూన్ 12( ప్రభాతవార్త)

ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో అధ్యాపకులు బోధించే 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఉన్న తరగతులను ఐదవ తరగతి వరకు కుదించేందుకు ఉన్నత స్థాయి అధికార ఆదేశాల మేరకు విద్యాధికారులు ప్రయత్నం చేయడంపై గురువారం ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాల గేటు వద్ద బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యాధికారులతో మాట్లాడుతూ చిన్న కొత్తపల్లి పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులకు బోధించే తరగతులను కుదించడం ఏమాత్రం సరి కాదని దీనివల్ల పిల్లలకు సమస్యలు తలెత్తుతాయని వాపోయారు. గత ఏడాది ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధించే వారిని ఆ తరగతులను ఐదవ తరగతి వరకు కుదించి మిగిలిన మూడు తరగతులను ఇతర పాఠశాలలో సర్దుబాటు చేయడం సరికాదని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. మిగిలిన తరగతులను వేరే పాఠశాలలో ఏ విధంగా కలుపుతారని కుదించిన పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు ఉంటుందని ప్రయాణంలో దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే అందుకు జవాబు దారి ఎవరుంటారని ప్రశ్నించారు. తరగతులను కుదించడం గ్రామస్తులు ససేమిరా ఒప్పుకోలేదు. చిన్న కొత్తపల్లి గ్రామంలో సుమారు 70 సంవత్సరాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించి ఉన్నదని సుమారుగా 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సంవత్సరాల తరబడి ఉండే తరగతులను అధికారులు కొత్తగా కుదిస్తే పిల్లలు సతమతమవుతారని పిల్లల భవిష్యత్తు తమకు ముఖ్యమని అధికారులు తీసుకునే నిర్ణయానికి ఒప్పుకోమని గ్రామస్తులు తెలిపారు. అధికారులు తరగతులను కుదించే ప్రయత్నం చేస్తే పిల్లలను పాఠశాలకు పంపమని పిల్లలకి ఇచ్చే టీసీలు కూడా తమకు అవసరం లేదని నిక్కర్షగా గ్రామస్తులు అధికార దృష్టికి తేవడం జరిగింది. పాఠశాల చైర్మన్ గౌతమి రాజేష్ , శ్రీకాంత్, సుబ్బయ్య పాఠశాల వద్దకు వచ్చి గ్రామస్తులతో కలిసి తమ పాఠశాలలోనే 8వ తరగతి వరకు విద్యార్థులకు విద్య బోధించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ గేటుకు తాళాలు వేసి బైఠాయించడం జరిగింది. కనీసం 7వ తరగతి వరకైనా తమ గ్రామంలో ఉండే పాఠశాలలోనే పిల్లలకు విద్య బోధించాలని అధికారులను కోరడం జరిగింది. ఈ సన్నివేశం జరగడంతో ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డి, డీఈవో శంషుద్దీన్, డిప్యూటీ డీఈవో రాజ గోపాల్ రెడ్డి, ఒంటిమిట్ట ఎంఈఓ వెంకటసుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఒంటిమిట్ట ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ రఫీ, స్థానిక పోలీసులు ఆ గ్రామానికి వెళ్లి గ్రామస్తులను సర్దుబాటు చేసే ప్రయత్నం చేయగా గ్రామస్తులు వినక పోవడంతో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేస్తామని గ్రామస్తులకు వాగ్దానం చేయడంతో పరిస్థితి సర్దుబాటయింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు గ్రామస్తులతో, అధికారులతో ఈ విషయంపై చర్చించడం జరిగింది. ఏదేమైనప్పటికీ తమ గ్రామంలోని పాఠశాలలోనే ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించేంతవరకు తమ పిల్లలను పాఠశాలకు పంపమని విద్యార్థుల తల్లిదండ్రులు తెగేసి అధికారులకు తెలపడం జరిగింది.




## ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలి

రాయచోటి జూన్ 12 ప్రభాతవార్త

అన్నమయ్య, కడప జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యములు పాఠశాల విద్యాశాఖ నిబంధనలు విరుద్ధంగా విచ్చలవిడిగా అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహించారని పలు మార్లు విద్యా శాఖధికారులుకు పిర్యాదు చేసిన వారికే వాత్తసు పలుకుతున్నారని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.రాయచోటి పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణంలో గురువారం మాట్లాడుతూ.. కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు పాఠశాలలు ప్రారంభం కాకమునుపే ఇప్పటికే 60 శాతం అడ్మిషన్స్ పూర్తి చేశారని, అడ్మిన్‌కు వచ్చే విద్యార్థి చేత నిబంధనలుకు విరుద్ధంగా అడ్మిషన్ టెస్టులు నిర్వహిస్తున్నారని, కేవలం నర్సరీకే వేల రూపాయలు వరకు తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని అదేవిధంగా పలు పాఠశాలలు సిబిఎస్ఈ సిలబస్ లేనపప్పటికీ ఉన్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారని,గుర్తింపు లేని పాఠశాల వివరాలు విద్యాశాఖ అధికారులు పత్రికలకు తెలియచేయాలన్నారు. అదేవిధంగా ప్రైమరీ పాఠశాలలు గుర్తింపు లేపినప్పటికీ కొనసాగుతున్నాయి అన్నారు. కావున ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు ఉమ్మడి జిల్లా నాయకులు గౌతమ్, రేహాన్, హాజీ అహ్మాద్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

రాయచోటి జూన్ 12 ప్రభాతవార్త

వివిధ కారణాలవల్ల చదువు మానేసిన వారు పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీ ఓపెన్ స్కూల్) ద్వారా ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించింది . ఈ సర్టిఫికెట్లకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల రెగ్యులర్ విద్యార్థులతో సమానమైన గుర్తింపు ఉంది. ఇక్కడ అర్హత పొందిన వారు ఎలాంటి ఉద్యోగానికైనా అర్హులే చదువుపై ఆసక్తి ఉండి ఓపెన్ స్కూల్ ద్వారా పది ,ఇంటర్ పూర్తి చేసిన వారుఇంజనీరింగ్ , మెడిసిన్ కోర్సు లు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా స్థిరపడి ఉన్నారు పదవ తరగతి లో చేరేందుకు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి 14 సంవత్సరాల వయసు నిండి ఉండాలి చదవడం, రాయడం తెలిసి ఉండాలి ఏదో ఒక తరగతి టి సి, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డును కలిగి ఉండాలి .అదేవిధంగా ఇంటర్ ప్రవే శానికి 10వ తరగతి మార్కుల జాబితా 10వ తరగతి టిసిని దరఖాస్తు తో పాటు అందజేయాలి .ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం మరియు శిబీ వారు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలి. దరఖాస్తులకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి 200 రూపాయల అపరాధ రుసుముతో ఆగస్టు 1 వ తేదీ నుండిఆగస్టు 15వరకు దరఖాస్తుకి అవకాశం ఉన్నది ఇతర వివరములకు పనివేలల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు సంప్రదించవచ్చు.ఆసక్తి కలవారు మీసేవ, ఏపీ ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.అన్నమయ్య జిల్లా అన్ని ప్రధాన మండలాల్లో ఏఐ సెంటర్లు ఉన్నవి కావున ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల హెడ్మాస్టర్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.

## దేనేపల్లి ఘటనపై డిఎస్పి పరిశీలన



ముద్దనూరు, జూన్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేనేపల్లి గ్రామంలో మంగళవారం నాడు మహిళపై దేనెపల్లె గ్రామానికి చెందిన రామ్మోహన్ మహిళపై కులం పేరుతో దూషించి, బలాత్కారయత్నానికి ప్రయత్నించిన ఘటన ప్రదేశాన్ని, అదే గ్రామానికి చెందిన శివ మరో నలుగురు వ్యక్తులు, రామ్మోహన్ పై గొడ్డలితో దాడి చేసిన పరిసరాలను జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. అనంతరం ఇరు వర్గాల కేసుల ఫిర్యాదులో ఉన్న సాక్షులను సిఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్, ఆధ్వర్యంలో డి.ఎస్.పి వివరాలను సేకరించినట్లు సిఐ పేర్కొన్నారు.

## హార్టికల్చర్ ఆఫీసర్‌గా సి.సింధూరి

లక్కిరెడ్డిపల్లి : జూన్ 12 ప్రభాతవార్త



ఉద్యాన శాఖ అధికారిణిగా సి.సింధూరి గురువారం బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీలల్లో భాగంగా కడప నుంచి కడప నుంచి లక్కిరెడ్డిపల్లి కు బదిలీ అయినట్లు ఇక్కడ పనిచేస్తున్న ఉద్యాన శాఖ అధికారిని నాగమణి ప్రమోషన్ లో బదిలీపై కడపకు వెళ్లినట్లు తెలిపారు.

## నేడు వెలిగల్లు పార్కులో యోగా క్యాంపెయిన్



గాలివీడు, జూన్ 12(ప్రభాతవార్త):

గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు పార్కు నందు నేడు ఉదయం మెగా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. ఆయన గురువారం మెగా యోగా నిర్వహించు ప్రదేశమైన వెలిగల్లు ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణలో భాగంగా మండల స్పెషలాఫీసర్, పీడీ పార్కు స్థలాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వెలిగల్లు ప్రాజెక్టు పార్కులో మెగా యోగా క్యాంపెయిన్ జరపబడుతుందని మండలంలోని అందరూ మండల స్థాయి అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరూ యోగాపై ఆసక్తి ఉన్న వారందరూ తప్పక హాజరుకావాలని తెలిపారు. యోగాలో పాల్గొని వారు ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరుగును. అందరూ కూడా 6 గంటలకు ఇక్కడకు చేరాలని కోరారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగభూషణం, ఎంపీడీఓ జవహర్‌బాబు, తహసీల్దార్ భాగ్యలత, ఎంఈఓలు నాగరాజు, శ్రీనివాసులు, వెలిగల్లు ఇరిగేషన్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



గాలివీడు, జూన్ 12(ప్రభాతవార్త):

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏడీ విజయ్‌కుమార్, ఏఈ లక్ష్మయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది, వినియోగదారులకు పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ లో కెపాసిటీకి సరిపడా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం వినియోగదారులకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల వ్యవధిలో సబ్సిడీ వచ్చే విధంగా విద్యుత్ శాఖ, సోలార్ డిస్ట్రిబ్యూటర్లు కృషి చేస్తున్నారని తెలిపారు. ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ల వరకు రూ.30 వేల నుంచి రూ.60 వేలు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా విద్యుత్ శాఖ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని గృహాలకు వినియోగించుకోవడం ద్వారా కరెంటు బిల్లులు ఆదా చేసుకోవచ్చన్నారు. వినియోగదారులు అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా అక్షరాభ్యాసం

లక్కిరెడ్డిపల్లి జూన్ 12 ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ దాది శారద ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పలకలు పిచ్చి అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా నమోదు చేసుకుని వారికీ అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోసాలపై ప్రజలకు అవగాహన



మైదుకూరు, జూన్ 12, ప్రభాతవార్త:

మండలం లోని జీవి సత్రం గ్రామంలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె.రమణారెడ్డి, గ్రామ సభ నిర్వహించి ప్రజలకు దొంగతనాలు మరియు ట్రాఫిక్, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. గ్రామాలలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరించిన, చిన్న చిన్న తగాదాలు, సమస్యల పైన గాని పోలీస్ వారిని సంప్రదించాలని గ్రామ ప్రజలకు పోలీస్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



పెండ్లిమర్రి, జూన్ 12, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఒక సంవత్సరం అయిన సందర్భంగా మండలంలో కూటమి నేతలు కేక్ కట్ చేస సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిందని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు పూర్తి అయ్యాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతోందని వచ్చిన ఏడాదిలోపే అన్ని పథకాలు ప్రజలకు అందేలా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్నమయ్య, చంద్ర ఓబులరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విశ్వనాథరెడ్డి, చెంద్రాయుడు, నరసింహారెడ్డి, నాగమల్లారెడ్డి, సింగపూర్ రాజారెడ్డి, సారథిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంకిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంగభద్ర కేసి కెనాల్ చైర్మన్‌ను పరామర్శించిన



వేంపల్లి జూన్ 12 :(ప్రభాత వార్త)

తుంగభద్ర కేసి కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన కొంతకాలంగా వెన్ను నొప్పి తో బాధపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న జోగిరెడ్డి కి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి పులివెందుల నియోజకవర్గం కసనూరు గ్రామంలోని ఆయన స్వగృహం లో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మీరు తొందరగా కోలుకొని మీ రాజకీయ అనుభవంతో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సింగారెడ్డి జయ రామి రెడ్డి సూచించారు. మారెడ్డి జోగిరెడ్డి ని పరామర్శించిన వారిలో పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి , వేముల మండల టిడిపి కన్వీనర్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు చాగలేరు మహేష్ ఉన్నారు.

## ఏడాది కూటమి పాలన



రామసముద్రం జూన్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిత్రపటాలకు పాలాభిషేకం చేసి గురువారం ఏడాది కూటమి పాలన ఘనంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు ఒక్క ఒక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇసుక ఉచితం తో ప్రజలకు మేలు జరిగింది, దీపం పథకంతో మహిళలకు మేలు,తల్లికి వందనం తో ప్రతి కుటుంబానికి మేలు,అతి త్వరలో మహిళలకు ఫ్రీ బస్సు,పెన్షన్ పెంపుతో వృద్ధులు, వికలాంగులకు భరోసా ఇలా ఏడాదిలో అన్ని వర్గాలకు మేలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణం రాజు, బిజెపి కృష్ణ మూర్తి రాజేష్ స్వామి,మాలేనత్తం సుధాకర్ రెడ్డి, మూగవాడి శివారెడ్డి, చలపతి నాయుడు, జి. శివకుమార్ రెడ్డి, లోకనాథ్ రాజు, హోటల్ నారాయణ స్వామి, లోకేష్ రెడ్డి, రమణ మండల మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, గోపాల కృష్ణ రమణ,రెడ్డెప్ప, సంఘమిత్రాలు, మహిళలు,ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సూర్యఘర్ యోజనపై అవగాహణ సదస్సు

దువ్వూరు, జూన్ 12, ప్రభాతవార్త:

దువ్వూరులోని కేసీ కెనాల్ వద్ద ఉన్న కళ్యాణమండపంలో శుక్రవారం ఉదయం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై అవగాహణ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఈ రాజకుమార్ తెలిపారు. ఇందుల్లో సోలార్ రూఫ్ టాప్ గురించి అలాగే విద్యుత్ బిల్లులు ఎలా తగ్గించుకోవాలి అనే విశయాలపై ఎస్ఈ రమణ, ఈఈ భరణీ కృష్ణ, డీఈ శ్రీకాంత్‌లు సవివరంగా తెలుపుతారన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు, విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు.

## 24గొర్రెలు అపహరణ

దువ్వూరు, జూన్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణ పల్లె గ్రామంలో 10వ తేది రాత్రి ఒక రైతుకు సంబంధించిన 24గొర్రెలు అపహరణకు గురైనట్లు బాధితుడు తెలిపారు. నారాయణ పల్లె గ్రామంలో తమ పొలం సమీపంలో కంచె వేసుకొని అందులో గొర్రెలు ఉండగా రాత్రిపూట గుర్తు తెలియని వారు తుఫాన్ వాహణంలో వాటిని అపహరించినట్లు బాధితుడు సుబ్బరాజు తెలిపారు. గొర్రెలు అపహరణకు గురైన విశయంపై దువ్వూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా గంగాదేవి

కలికిరి, జూన్ 12, ప్రభాతవార్త:

కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా వాసనూరి గంగాదేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నవాజుల్లాను, పల్లవోలు పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తూ ఆమె స్థానంలో పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ కార్యదర్శిగా విధులు నర్వహస్తున్న గంగాదేవిన నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు వైయస్సార్ విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన

బద్వేలు అర్బన్, జూన్ 12, ప్రభాత వార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జూన్ 13వ తేదీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా యువజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఒక సంవత్సరం గడిచినప్పటికీ, విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం, అలాగే "యువగళం" పేరుతో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగాలు ఇచ్చే వరకు నెలకు 3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడం యువతను తీవ్రంగా నిరాశకు గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ హామీల అమలును డిమాండ్ చేస్తూ కడపలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఉదయం 9:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి, అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని అభ్యర్థిస్తున్నానారు.

## ప్రజా విన్నపాలను పారదర్శకంగా పరిష్కరించాలి



పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:

ప్రజల నుంచి అందే విన్నపాలను పారదర్శకంగా వాటిని పరిష్కరించి వారికి న్యాయం చేయాలని పీలేరు తహశీల్దారు శివకుమార్ తెలిపారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతుల నుంచి ఇప్పటివరకు అందిన వినతులు, దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో తనకు కారణాలు తెలియజేయాలని, అదేవిధంగా పెండింగ్లోని అర్జీలపై అవగాహన కల్పించుకుని తనకు కూడా తెలియజేయాలని తహశీల్దారు ఆదేశించారు. ఇప్పటివరకు పెండింగ్లోని అర్జీలను ఎన్నింటిని పరిష్కరించారో, అపరిష్కృతంగా మరెన్ని మిగిలి ఉన్నాయో కూడా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం ప్రవేశపెట్టిన 30 జిఓ యాక్ట్ ను కూడా ప్రతి ఒక్క నిరుపేద సద్వినియోగం చేసుకునే లా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రశేఖర్ ప్రసాద్, వీఆర్వోలు ఎల్లప్ప, హేమంత్ నాయక్, శ్రీనివాసులు రెడ్డి, శేఖర్, కళ్యాణి, వెంకటరమణ, సిద్దయ్య, ఇమ్రాన్ లతోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ సందర్శన





పోరుమామిళ్ల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:

పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఏఎంఓ టి. విజయ్ భాస్కర్ పోరుమామిళ్ల మోడల్ స్కూల్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ సి.వి.బి.వి. సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఎంఓ భాస్కర్ సంవత్సరం నుండి ఎంపీపీ ఎస్ మెయిల్ స్కూల్ పోరుమామిళ్ల మోడల్ ప్రైమరీగా అప్గ్రేడ్ అయినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేసి విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నదని చెప్పారు. అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతేకాకుండా, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ బి. ఫణి రావు, సీఆర్ఎంటీ జనార్దన్ శెట్టి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పరిశీలన



పోరుమామిళ్ల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ పట్టణంలోని పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో గురువారం సిసి రోడ్డు వేస్తుండగా ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్లు పనులు నిలిచిపోయాయని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే పోరుమామిళ్ల ప్రధాన రహదారిని సుందరంగా ఏర్పాటు దిశగా సాగుతున్న పనులను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యమైన రోడ్డు ఏర్పాటుకు కాంట్రాక్టర్లు కూడా సహకరించాలని అప్పుడే పది కాలం పాటు రోడ్లు నాణ్యతతో ఉంటాయని ఆయన తెలియజేశారు.

## కొటాలలో ఘనంగా విజయోత్సవ సంబరాలు

కలికిరి, జూన్ 12, ప్రభాతవార్త:

మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో గురువారం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావడంతో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంటు టీడీజీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావడం ఎన్నికల ముందు సీఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విజయవంతం కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కలికిరి మండలం మైనార్టీ టీడీపీ అధ్యక్షులు మున్వర్ అలీ, చీకటిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, మేడికుర్తి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు పూర్ణచంద్ర, రాజంపేట పార్లమెంటు టీడీపీ కురభ సంఘం ఛైర్మన్ జనార్ధన్‌గౌడ్, పత్తేగడ ఎంపీటీసీ కృష్ణయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో ఘనంగా విజయోత్సవ సంబరాలు



కలికిరి, జూన్ 12, ప్రభాతవార్త:

కలికిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మాలతి, వైస్‌ఛైర్మన్ సనావుల్లా ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్లు శ్రీనివాసవర్మ, రాంబాబు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చవేడం, అలాగే పీలేరు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు అమలు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ కురభ సంఘం అధ్యక్షులు జనార్దన్‌గౌడ్, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, మార్కెట్‌యార్డు సిబ్బంది, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, కలికిరి పంచాయతీ మాజీ సర్పంచ్ ఆంజమ్మ, తెదేపా నాయకులు సిద్దప్ప ఆచారి, రమేష్, గోపి, ఏసురాజు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లాపురం అమ్మవారి జాతర

కలికిరి, జూన్ 12, ప్రభాతవార్త:

మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో 2 రోజులుగా ఎనిర్వహించిన శ్రీ సల్లాపుర అమ్మవారి జాతర అలాగే గుట్టపాలెం పంచాయతీలో నిర్వహించిన శ్రీ పాలేటమ్మ అమ్మవారి జాతర ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జాతర కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా జరిగింది. కొటాల గ్రామంలో సల్లాపురం అమ్మవారి జాతర దర్మకర్తలు వాసనూరి చంద్రశేఖర్, వాసనూరి చల్లయ్య, ఆలయ సభ్యులు అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సల్లాపురమ్మ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో పుష్ప పల్లకిలో ఊరేగించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు. జాతరకు వచ్చిన భక్తులకు దర్మకర్తలు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు నిర్వహించారు. గుట్టపాలెంలో పాలేటమ్మ అమ్మవారి జాతర ప్రశాంతంగా జరిగింది.

## కూటమి పాలన ఏడాది సంబరాలు.



చిట్వేలి ,జూన్ 12, ప్రభాతవార్త:

కూటమి పాలన ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసి, సంక్షేమ పాలనను అందిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని నక్కలపల్లి సర్పంచ్ ప్రతినిధి మద్దిన చంద్రమోహన్ అన్నారు. గురువారం చంద్రమోహన్, మద్దిన దశరథ నాయుడు, కట్టా గిరిబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి కూటమిపాలన ఏడాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ లో భాగంగా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్, మత్స్యకారుల భరోసా, కుటుంబంలోని పిల్లలందరికీ విద్యా దీవన వర్తింపు, పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, వేగవంతంగా రాజధాని, పోలవరం నిర్మాణం లాంటి పనులను చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. డీఎస్సీ నిర్వహణతో నిరుద్యోగుల్లో వెలుగును నింపిన గొప్పతనం కూటమిదన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల సంతృప్తి వ్యక్తపరుస్తున్నారని వారన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు గ్రామస్తులు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు..



సుండుపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ లోని పీలేరు ప్రధాన రహదారిపై వెలసిన ఆంజనేయస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ స్వామి వారి దీవెనలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ స్వామి వారి ఆశీస్సులు భక్తాదులతో పాటుగా ప్రతిఒక్కరికి అందాలని కోరుకున్నారు. అలానే స్వామి వారి తిరుణాల పురస్కరించుకుని భక్తులందరూ మొక్కులు చెల్లించుకునేందుకు వివిధ రకాల రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చాందిని బండ్లు చెక్కభజనలు కోలాటాలు డిజెలు డప్పులు వాయిద్యాలు బాణసంచాలు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా తిరుణాల మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణోత్సవం

చిట్వేలి, జూన్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారం శ్రీ భూనేళా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కల్యాణ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. పూజాది,అన్నదాన కార్యక్రమాలతో పాటు కళ్యాణోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. చిట్వేలి గ్రామంలోని క్రేజీ గ్రూపు మహిళలు సుబ్బు శర్మ ఆధ్వర్యంలో స్వామివారి ముంగిట భక్తి గీతాలను కోలాటం చేశారు. తదుపరి రాత్రి స్వామి వారిని గజవాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో రాజకీయ నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా ఏడాది కూటమి పాలన వేడుకలు



**సిద్ధవటం జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా బస్టాండు కూడలిలో గురువారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే గుంతలు పడిన రోడ్లను బాగు చేయడం జరిగింది. మండలంలోరెండు కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అమలవుతాయన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ ఏడాది పాలనలో తల్లికి వందనం పథకం ద్వారా ఏటా 15000 వేల రూ, ఏడాది పాలనలో ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడుసర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయ భాస్కర్ రెడ్డి, లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి బిజెపి నేత భాస్కర్ రెడ్డి టిడిపి వీరనాల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ వార్షిక విజయోత్సవం



**పెనగలూరు జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఎన్‌డిఏ ప్రభుత్వ విజయోత్సవ సంబరాలు ఈ కార్యక్రమం మండల నాయకులు ఏంజెర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సంరక్షణ, మహిళా సాధికారతను ప్రాధాన్యతగా పెట్టిన వివిధ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పరిశ్రమలను అభివృద్ధిని ప్రోత్సహించడంలో పెట్టుబడులను ఆకర్షించడంలో మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడంలో విజయవంతం అయిందని మరియు రైతులకు మద్దతు ఇవ్వడం గ్రామీణ జీవన ఉపాధి మెరుగుపరచడంలో ప్రభుత్వం మెరుగైన పనితీరును అనుకరిస్తున్నారు సుపరిపాలనకు సహకరించిన ప్రజలు కు ప్రభుత్వ ఉద్యోగులు కుప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు చంద్రమోళి, పెరుగు కిష్టయ్యనాయుడు, రామ్మోహన్ నాయుడు,శంకర్ నాయుడు నాగేశ్వర్ నాయుడు, మరియు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం



**చిన్నమండెం జూన్12 ప్రభాత వార్త:**

బోనమల గ్రామం కనకంటివాండ్లపల్లి లో వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయానికి గురువారం గ్రామ పర్యటనలో భాగంగా స్వామి వారి ఆలయానికి 20 వేల రూపాయలు గుడి అభివృద్ధి కొరకు ఆలయ కమిటీ సభ్యులకు తన సొంతూ సహాయముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు



**చిన్నమండెం జూన్12 ప్రభాత వార్త:**

కూటమి ప్రభుత్వానికి సరిగ్గా ఇవాల్టికి ఏడాది పూర్తయిందని మేనిఫెస్టోలో ఇచ్చినవి కాకుండా ఇవ్వనివి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏడాది పాలన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ భాష మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు అని సంపద సృష్టించి సంపదని ఎలా పంచి పెట్టాలి అనే దూరదృష్టితో పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు 275 కు పైగా బోర్లు వేయించి ట్యాంకులను కట్టి నీరు సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చన స్కూల్స్ కరస్పాండెంట్ మరియు కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు మదన బసిరెడ్డి మురళి రవి రోఫా రఫీ చిన్న కృష్ణారెడ్డి మహమ్మద్ మరియు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఏడాది పరిపాలన అభివృద్ధికి తార్కాణం

**రామాపురం, జూన్ 12 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వానికి సరిగ్గా ఈ రోజు ఏడాది అభివృద్ధికి తార్కాణం అని మేనిఫెస్టోలో ఇచ్చినవి కాకుండా ఇవ్వనివి కూడా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. గురువారం రామాపురం అతిధి గృహంలో ఏడాది పాలన పరంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాలివీటి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు అని రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా పని చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మద్దిరేవుల రమేష్ రెడ్డి భవనం వెంకటరామిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి అంజనారెడ్డి ఎస్టీ ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యవసాయ అధికారి బదిలీ

**రామసముద్రం జూన్ 12 ప్రభాతవార్త**

వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మండలానికి అనంతపురం నుండి ఇక్కడకి రానున్న వ్యవసాయ అధికారిగా జాఫర్ రానున్నారని వారికి సహకరించాలని మోహన్ కుమార్ కోరారు.

# వైకాపా అరాచకాలు చేస్తే.. మేము అభివృద్ధి చేశాం

**తంబళ్లపల్లె జూన్ 12 ప్రభాతవార్త :**

గత వైకాపా ఎమ్మెల్యే తంబళ్లపల్లెను బ్రిటిష్ పాలన కంటే హీనంగా అరాచకాలు, దౌర్జన్యాలతో దోచుకోగా మా కూటమి పాలనలో ఏడాదిలోనే తంబళ్లపల్లెను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి తెలిపారు. గురువారం తంబాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఏడాది కూటమి పాలన విజయోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల నుండి జయచంద్రారెడ్డి వేలాదిమంది టిడిపి కుటుంబ సభ్యుల జయజయ ధ్వానాలమధ్య పాత బస్టాండ్ మీదుగా క్రాస్ రోడ్డు చేరుకున్నారు. ఎన్టీఆర్ ఘాట్లో ఏడాది విజయోత్సవ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ర్యాలీ ఉద్దేశించి జేసీఆర్ మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో రోడ్లు మరమ్మత్తులు, సిసి రోడ్లు, గోకుల నిర్మాణాలు, నాబార్డ్, పిఎంజిఎస్‌వై రహదారులు, జల జీవన్ మిషన్లో తాగునీటి పనులు, తోబాటు 4000 పెన్షన్,ఉచిత దీపం కనెక్షన్లు, అన్నా క్యాంటీన్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సర్వీసు కొనసాగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో సీడ్ మల్లికార్జున నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, తరుగు శివారెడ్డి, వై జి సురేంద్ర, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, కాలా నారాయణ, బీ కొత్తకోట లోకనాథ్ రెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, పురుషోత్తం, వీరాంజనేయులు, ఉత్తమ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జగదీష్, సామి రెడ్డి, తెలుగు యువత రాజు, నరసింహులు,జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రాజంపేట రీజెన్సీ నలంద ప్రాంగణంలో గురువారం పూర్వ విద్యార్థుల సందడితో మారు మ్రోగింది. ఇక్కడ చదివి ఉన్నత పదవుల్లో వున్న పూర్వ విద్యార్థులను, ప్రాంగణ యాజమాన్యం సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేసింది. ఈ సమావేశనికి అధ్యక్షత వహించిన డాక్టర్ బర్ల వెంకటేశ్వర్లు ఐఐఎం అహ్మదాబాద్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలను దేశ విదేశాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్య సంస్థలుగా తీర్చి దిద్దటానికి చైర్మన్ డాక్టర్ జి. ఎన్. నాయుడు కట్టుబడి వున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు, హెడ్ మాస్టర్ వెంకట సుబ్బయ్య ప్రతిభావంతులకు సన్మానం జరిపారు. సభలో నాగేంద్ర బాబు తమ సందేశాన్ని ఇచ్చారు.

## మదనపల్లె తహశీల్దార్‌గా కిషోర్‌కుమార్‌రెడ్డి

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**



మదనపల్లె తహశీల్దార్‌గా కె.కిషోర్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఉన్న తహశీల్దార్ ధనాంజనేయులు కురబలకోటకు బదిలీ కావడంతో వీరప్పనాయునిపల్లె మండల తహశీల్దార్‌గా ఉన్న కిషోర్‌కుమార్‌రెడ్డిని మదనపల్లెకు బదిలీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ బదిలీ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, విఆర్ఓలతో రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. జిల్లాలోనే పెద్ద రెవెన్యూ మండలంగా ఉన్న మదనపల్లెలో సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

## పులివెందుల కదిరి రోడ్డులో టీడీపీ జెండాల కాల్చివేత

**వైయస్సార్‌పై అభిమానంతోనే చేశానంటున్న బాలాజీ నాయక్**

**పులివెందుల,జూన్ 12,ప్రభాత వార్త:**

కదిరి రింగ్ రోడ్డులో టిడిపి జెండాలను తీసివేసి వాటిని కాల్చివేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటన పై టీడీపీ నాయకులు అర్బన్ స్టేషన్ నందు పిర్యాదు చేయడంతో పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే కనంపల్లికి చెందిన బాలాజీ నాయక్ అనే వ్యక్తికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద అభిమానంతో కదిరి రింగ్ రోడ్డు సర్కిల్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న తోరణాలు చించుతూ ఉండగా అదే సమయంలో బాలాజీ నాయక్ బామ్మర్ది తిరునాద్ నాయక్ తన మిత్రులతో వచ్చాడనీ బాలాజీ నాయక్ పోలీసులకు తెలిపినట్టు సమాచారం. వాస్తవానికి టిడిపి తోరణాలు తీసివేసి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం అభిషేకం చేయాలనుకున్నట్టు పోలీస్ అధికారులుకు వెల్లడించినట్టు తెలిసింది.అయితే టిడిపి జెండాలు తీసివేసే వాటికి నిప్పు పెట్టిన కొద్ది సమయంలోగా విషయం తెలిసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్టు విషయం తెలియ వచ్చింది.ఈ సంఘటన పై వాస్తవాలు ఇంకా బయటికి రావాల్సి ఉంది. అయితే దొరికిన నలుగురిలో బాలాజీ నాయక్ తప్ప మిగిలిన ముగ్గురు మైనర్ బాలురు ఉన్నట్టు సమాచారం. తెలిసిన సమాచారం మేరకు బాలాజీ నాయక్ తో పాటు తిరునాథ్ నాయక్ ,మోటు వేదాంత ,షేక్ మొహమ్మద్ వీరస్ అనే ముగ్గురు మైనర్లు ఉన్నట్టు సమాచారం.అయితే పోలీసులు ఈ ఈ సంఘటనపై మీడియా ప్రతినిధులు ఆరా తీయగా ఎటువంటి వివరాలు తెలుపక పోవడం గమనహర్హం.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

**సంబేపల్లి జూన్ 12,ప్రభాత వార్త:**



కూటమి ప్రభుత్వానికి సరిగ్గా ఇవాల్టి ఏడాది పూర్తయిందని మేనిఫెస్టో ఇచ్చినవి కాకుండా యునివి కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని సంబేపల్లి మండల మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏడాది పాలన వేడుకలను. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మల్ల నరసారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం మన ముఖ్యమంత్రిచంద్రబాబుకు రెండు కళ్ళు అని సంపద సృష్టించి సంపత్ని ఎలా పంచి పెట్టాలి అనే దూర దృష్టితో పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిన్న రెడ్డి యాదవ్ డిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి నూరు ఎకరాల రంగారెడ్డి కోనాసి సుబ్బరాజు యాదవ్ అఖండ నాయక్ మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి యువకులం హరి యాదవ్ పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్ల పెంపకంతోనే మానవ మనుగడ

**సంబేపల్లి జూన్ 12,ప్రభాత వార్త:**



మానవాళి మనుగడకు ప్రాణాధారమైన చెట్లను ప్రతి ఒక్కరూ పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ అన్నారు. పాఠశాల ప్రారంభం సందర్భంగా గురువారం ఉదయం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్ల నరికివేతతో వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ పెరిగి ఓజోన్ పొర దెబ్బతింటుందని తెలిపారు. మొక్కల పెంపకం తోని ఈ సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.అనంతరం పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు శ్రీ రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిదంబర్ రెడ్డి, శేషారెడ్డి, బి ఎస్ పద్మావతి, నాగేశ్వర నాయక్, రామలింగారెడ్డి, ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలకు UGC అటానమస్ హోదా




**రాయచోటి జూన్ 12 ప్రభాతవార్త**

రాయచోటిలో ఉన్న శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) నుండి అటానమస్ హోదా లభించింది. 2001 లో స్థాపితమైన ఈ కళాశాల 25 సంవత్సరాలుగా సాంకేతిక విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తూ వస్తోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కే. పి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, నాణ్యమైన బోధన, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సుపై నిరంతర కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందని" తెలిపారు. కాగా, కళాశాలకి ఇప్పటికే NAAC B+ గ్రేడ్ వచ్చిందని దీని ద్వారా నా ణ్యమైన విద్య అందించడం జరుగుతుంది తెలిపారు. 2025, 26 విద్యా సం వత్సరం నుంచి అటానమస్ హోదా అమలులోకి రానున్నది అని మరియు ఈ హోదాతో కళాశాలకు సిలబస్ రూపొందింపు పరీక్షల నిర్వహణ ఫలితాల ప్రకటన మరియు అటానమస్ హోదా ద్వారా పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇండస్ట్రీ ఓరియెంటెడ్ కోర్సులు, నూతన కోర్సులు, మరియు పరి శోధనాధారిత విద్యా విధానాలు అమలులోకి తెచ్చే అవకాశముందని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అటానమస్ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలు శాస్త్రీయ అవగాహన అంతర్జాతీయ ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సంబరాలు జరుపు కున్నారు.

## ఏడాది పాలనపై టిడిపి నాయకులు సంబరాలు



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియిన సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీ టిడిపి నాయకులు ఎస్.ఆర్. షంషీర్‌ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఉత్తమరెడ్డి, మహేష్, లక్ష్మీపతి, గుర్రప్ప, షామీర్, రఘుపతినాయుడు, భాస్కర్, మల్లికార్జుననాయుడు, పూలకుంట్ల హరి, జేసిబి వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రాజంపేట పార్లమెంట్‌నేత ఆర్‌జె.వెంకటేష్**



శేరుశెనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తొందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. గురువారం రాచేటివారిపల్లెలో రైతులకు సబ్సిడీ వేరుశెనగకాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఓ వైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకొన్న సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్ళ వైసిపి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులు అన్నీ చక్కబెట్టిందన్నారు. త్వరలోనే సూపర్-6 హామీలను అమలు చేస్తామన్నారు. ఏరువాక ప్రారంభమైన వెంటనే రైతులకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మదు, నాయకులు మల్లికార్జున, నరసింహారెడ్డి, సదాశివరెడ్డి, మనోహర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, రవి, శివక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 15న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు..

**కడప కార్పొరేషన్ జూన్ 12 ప్రభాతవార్త:**

15న కడప పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో తొగటవీర క్షత్రియ కుల పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు తెలిపారు. 2024,25 విద్యా సం వత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 59 విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను, నగదు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తున్నామన్నారు. కడప నగర పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ఇస్తామని, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని తొగటవీర క్షత్రియ కుల బాంధవులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వెలుగు స్కూల్‌లో టిబి ముక్త్ భారత్‌పై అవగాహన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం టిబి ముక్త్ భారత్ అభియాన్‌పై ప్రత్యేక క్యాంపియన్‌ను నిర్వహించారు. డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్‌రఫి, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు టిబి ముక్త్‌భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపియన్‌ను విజయవంతం చేద్దామని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందరోజుల కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి మద్యం, పొగతాగువారికి గతంలో టిబి జబ్బు వచ్చి బాగ అయిన వారిని, హెచ్‌ఐవి పాజిటీవ్ వారిని, బిఎంఐ 18కంటె తక్కువ ఉన్నవారిని, గర్భవతులను, షుగర్ ఉన్నవారిని, దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించి ఆరునెలలు చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. రోజు ఖాతాలో రూ.1000లు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్లపల్లి అధ్యక్షుడుగా రెడ్డప్ప నాయుడు.



**తంబళ్లపల్లె జూన్ 12 ప్రభాతవార్త :**

మండలం గుండ్లపల్లి పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రెడ్డప్ప నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. గురువారం జరిగిన ఎన్నికలో నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గుండ్లపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాలా నారాయణ, బేరి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి రామచంద్ర, మధు, గులాం, నరసిం హులు, ఎమ్మార్పీఎస్ వేట మల్లికార్జున, సురేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు విజయోత్సవ సంబరాలు



**చాపాడు, జూన్ 12, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా, చాపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి విజయోత్సవ వేడుకలు ఎన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెదేపా నాయకులు కె.సి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ ద్వార్శల గురివిరెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు సానే ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు చియ్యపాడు పెద్ద శివారెడ్డి, కేతవరం నారపురెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల సుదర్శన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ డి.వీరశేఖర్ రెడ్డి,టీ.ఓపల్లె నాగేశ్వర్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలి రామ్మోహన్,సిద్దారెడ్డిపల్లె వి.సుబ్బిరెడ్డి,బి.ప్రతాప్ రెడ్డి, చాపాడు హర్షవర్ధన్ రెడ్డి,గోసుల వీరారెడ్డి, కొత్తపల్లె వీరారెడ్డి, నరహరిపురం కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు



అక్రమ కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

**పులివెందుల, జూన్ 12, ప్రభాతవార్త:**

అక్రమంగా రోడ్లపై కట్టిన కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. గురువారం స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద నుండి గరండాల వంతెన వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను జెసిబి లతో తొలగించడం జరిగింది. శానిటరీ ఇన్స్పెక్టర్ తేజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా దుకాణాల ముందర రోడ్డుపైకి సాగి అక్రమంగా నిర్మాణాలు చేపడితే తొలగించడం తోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా కట్టడాలు కట్టిన వారు స్వచ్ఛందంగా దుకాణాల ముందు తొలగించుకోవాలని కోరారు.

## సెక్యూరిటీగార్డ్‌పై దాడి చేయడం హేయమైన చర్య

**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త :**

పీలేరు హాస్పిటల్ నందు సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నటువంటి ధరణిపై దాడి చేసిన మహేష్‌ను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద అరెస్ట్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏ ప్రభుత్వం వచ్చినా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. దళితులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ తరఫున నేను విజ్ఞప్తి చేస్తున్నా దళితులపై దాడులు ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా అదేవిధంగా డిమాండ్ చేస్తున్నా ఎస్సీ ఎస్టీ అటాస్టీ చట్టాలను ప్రభుత్వాలు వారి స్వార్థం కోసం తప్పితే నిజమైన దళితులకు జరిగితే ఎస్సీ ఎస్టీ కేసు ఎక్కడ ఉపయోగపడలేదు. ధరణి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి డీఎస్పీ విచారణ జరిపి న్యాయంచేయా లని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నా లేని పక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలతో కలిపి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు ఏ నాగేశ్వరయ్య ఆంజనేయులు ఈపురు ఆంజనేయులు శేషాద్రి బాబు అశోక్ సామ్రాట్ పత్తిపాటి వెంకటేష్ ఎస్టి నాయకులు పాపులమ్మ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# రైతుల సంక్షేమం కోసం మోదీ విప్లవాత్మక సంస్కరణలు


మాట్లాడుతున్న బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కుమారస్వామి

**రాజంపేట,జూన్ 11 ప్రభాతవార్త**

మోదీ నాయకత్వంలో దేశంలో రైతుల సంక్షేమం కోసం విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గురువారం భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంట నష్టపరిహారం అందించే ఫసల్ బీమా యోజన, పండించిన పంటకు కనీస మద్దతు ధరలు ప్రకటించడం, సాయిల్ హెల్త్ కార్డులు, పండించిన పంటను ఎక్కడైనా అమ్ముకునే మార్కెట్ సౌకర్యం, సేంద్రియ వ్యవసాయం ప్రోత్సాహం, డ్రోన్స్ ద్వారా తక్కువ ఎరువులతో పిచికారి చేయడం, తదితర వ్యవసాయ పథకాలు రైతులకు చేకూరేలా రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో కిసాన్ మోర్చా కమిటీలు నియమించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబడిన ప్రాంతం లో మైక్రో మైనర్ ఇరిగేషన్ ద్వారా వర్షం నీటిని నిల్వ చేసే ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు.అలాగే ఇక్కడి హార్టికల్చర్ పంటలకు సరైన మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని,సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహకాలు ఉపయోగించుకుని రైతు ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి చంద్ర మౌళి, నంద్యాల పార్లమెంటు ఇంఛార్జి పోతుగుంట రమేష్ నాయుడు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జి ఓసూరి కిరణ్ కుమార్, గ్రామ కమిటీల రాయలసీమ ఇంఛార్జి శరత్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి క్రిష్ణ యాదవ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మనోహర్ గౌడ్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఘనత తెలుగుదేశం పార్టీదే


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**లక్కిరెడ్డిపల్లి : జూన్ 12 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కొన్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ దే అని లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదన్ మోహన్, అన్నమయ్య జిల్లా తెలుగు యువత అధ్యక్షులు తోపుకోట నవీన్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి టిడిపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 వేడు తల్లికి వందన పథకం తల్లులు ఖాతాల్లో జమ చేశారన్నారు. అలాగే రాష్ట్రంలో 67 లక్షల తల్లుల ఖాతాలలో 27 45 వేల కోట్ల రూపాయలు జమ చేశారన్నారు గత ప్రభుత్వం లో అమ్మఒడి అనే పథకం కేవలము మూడేళ్ల పాటు 13 వేల రూపాయలు రెండే పాటు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది లోపే ఇచ్చిన హామీలలో అన్ని నెరవేర్చారన్నారు. ప్రభుత్వ పథకాలు ఇంటికి తీసుకెళ్లామని వారన్నారు. విద్యాభివృద్ధి మద్దతుగా ప్రభుత్వ పాఠశాల చదువుకున్నటువంటి విద్యార్థులకు స్కూల్ కిట్లు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, వాటర్ బాటిల్, స్కూల్ యూనిఫామ్ విద్యా సంవత్సరం మొదలైనప్పుడు విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు , విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండారు వెంకటరామరాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, ముదిరాజ్ కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, మాగి వెంకటరమణ, ముక్తార్ అహ్మద్, మల్లి, షేక్ అహ్మద్,కావలి ఆంజనేయులు, యోగాంజనేయులు రెడ్డి, పకీరయ్య, ఓబులేసు, క్రిష్, పెండం రామాంజనేయులు, రెడ్డయ్య, సునీల్, నాగమల్లయ్య, బిజెపి కృష్ణ,బాబు, మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కడప మేయర్ పీఠం కోసం ఎమ్మెల్యే ప్రయత్నాలు



**కడప కార్పొరేషన్ జూన్ 12 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక కడప కార్పొరేషన్ లో 4 వేల పింఛన్ లను తగ్గించిందని, సంక్షేమ పథకాలలోనూ కోత విధించిందని, వాగ్దానాల అమలులో జాప్యం, సూపర్ సిక్స్ పథకాల అమలు లేదని కడప మేయర్ కె. సురేష్ బాబు దుయ్య బుట్టారు. గురువారం కడప నగరపాలక సంస్థలో తన చాంబర్ లో విలేకరులతో కడప మేయర్ సురేష్ బాబు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో వైసిపీ వారిని భయభ్రాంతులకు కూటమి ప్రభుత్వం గురి చేస్తుందన్నారు. గత ఏడాది డిసెంబర్ లో అనారోగ్య కారణంగా హైదరాబాదులో నిలోఫర్ ఆసుపత్రిలో నేను చికిత్స పొందుతున్న సమయంలో.. నా కుమారుడు కాంట్రాక్టర్ అని, పనులు చేశాడని అని నాపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా నాకు నోటీస్ కూడా పంపారని తెలిపారు. మేయర్ పీఠం నుంచి దించాలని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. వారి ప్రలోబాలకు వైసిపీ కార్పొరేటర్లు లొంగలేదన్నారు. ఎమ్మెల్యే కుట్రలు కుతంత్రాలకు భయపడమన్నారు. జనరల్ బాడీ సమావేశ మందిరానికి తాళాలు వేయడం తగదన్నారు. తాళాలు తెరవాలని కార్పొరేటర్లు కోరినా.. అధికారులు తెరవలేదన్నారు. కడప నగర వాసుల సమస్యలపై జనరల్ బాడీ సమావేశం నిర్వహించాల్సి ఉందని.. రెండు రోజులు వేచి చూస్తామని.. లేనియెడల సమావేశం మందిర తలుపులు తెరవడానికి వెనకాడ బోమని హెచ్చరించారు. మేయర్ అభీష్టం మేరకు కార్పొరేషన్ లో మేయర్ పక్కన ఎమ్మెల్యే లకు కుర్చీలు వేస్తామన్నారు. మా కార్పొరేటర్లకు గౌరవం ఇవ్వడం లేదని, శంకుస్థాపనలకు పిలవడం లేదని చెప్పారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహారించడం తగదన్నారు.

## టీబీ ముక్తి భారత్ అభియాన్ ప్రారంభం



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త :**

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా"టిబి ముక్తి భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టిబి కాంపెయిన్ " ను ప్రొద్దుటూరు అర్బన్ నందు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఈ ప్రోగ్రామ్ ప్రారంభించామని, ఫీల్డ్ లో ఏయన్మ్లు మరియు ఆశల ద్వారా ధూమపానం, మధ్య పానం, షుగర్, పోషకాహర లోపం, హెచ్ఐవి, కిడ్నీ, క్యాన్సర్, ధీర్ఘ కాలిక వ్యాధులు, టిబి మందులు వాడి నయమైనవారు మరియు వారి కుటుంబ సభ్యులు మరియు క్షయ వ్యాధి లక్షణాలు వున్నవారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్ష అవసరమైతే ఎక్స్ రే తీస్తారని, టిబి ఉందని నిర్ధారణ అయితే వారికి ఆరు నెలలు ఉచిత మందులు ఇస్తామని, ప్రతి నెల నిక్షయ పోషణ యోజన ద్వారా 1000 రూపాయలు వారి బ్యాంకు అకౌంట్ కు జమ చేస్తారని, టిబి మందులు క్రమం తప్పకుండా వాడుటకు ప్రభుత్వం తరపున పనిచేసే ఆశ వర్కర్స్ డాట్ పద్ధతి పనిచేస్తారని, జ్వరం, రెండు వారాలు మించి దగ్గు వుండడం, ఛాతిలో నొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, అలసట, ఆయాసం, గళ్ళలో రక్తం పడటం మొదలగు లక్షణాలు వుంటాయని, క్షయ వ్యాధి రాకుండా బీడీ, సిగరెట్, పాన్ మసాలా, ఆల్కహాల్ కు దూరంగా వుండాలని, తుమ్మె వారికి దగ్గె వారికి దూరంగా వుండాలని కావున ప్రజలందరూ పైన తెలిపిన లక్షణాలు వుంటే మా సిబ్బందికి తెలిపి పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్ శంకర్, సిఓ నాగ జ్యోతి, టిబి హెల్త్ అసిస్టెంట్స్ గురు ప్రసాద్, సిద్ధారెడ్డి మరియు సిబ్బంది,ఏయన్యం ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు స్ఫూర్తిదాయకం.

### ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రషీద్ ఖాన్.

**తంబళ్లపల్లె జూన్ 12 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం లో జల జీవన్ మిషన్ కార్యక్రమంలో జరుగుతున్న తాగునీటి పైప్ లైన్ పనులు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రషీద్ ఖాన్ కొనియాడారు. గురువారం ఆయన నియోజకవర్గంలోని పెద్దమండెం, పీటీఎం, మొలకలచెరువు, తంబళ్లపల్లె మండలాలలో సుడిగాలి పర్యటన చేసి జల జీవన్ మిషన్ లో జరుగుతున్న తాగునీటి సరఫరా పనులు తోపాటు ఇంటింటికి ఏర్పాటు చేసిన కుళాయిల పనితీరు పై ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్యంగా తంబళ్లపల్లి మండలంలో జరిగిన పనులలో నాణ్యత తో పాటు ఇంటింటికి కుళాయిల ఏర్పాటు విధానం బాగుందని ఏఈ వినోద్ కుమార్ ను ప్రశంసించి మిగతా మండలాలలో సైతం ఇదేవిధంగా నాణ్యత లోపం లేకుండా జలజీవన్ మిషన్ తాగునీటి వనరుల పనులు వేగవంతం చేయాలని సూచించారు. జల జీవన్ మిషన్లో జరుగుతున్న తాగునీటి అభివృద్ధి పనులు నిర్వహణలో సంబంధిత అధికారులు విధిగా పర్యవేక్షించాలని కాంట్రాక్టర్లు సైతం నాణ్యత లోపించకుండా పనులు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ఏ ఈ వినోద్ కుమార్ తో పాటు టిడిపి నాయకుడు దేరంగుల చంద్ర, జయరాం రెడ్డి,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలు

**బద్వేల్ అర్బన్ ,జూన్ 12, ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, పరిటాల వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో గురువారం బద్వేలు వాసవీ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి రోజూ పని చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే"పేదల సేవల్లో, ఖిపెన్షన్లు,"అన్న క్యాంటిన్లు, దీపం2, "తల్లికి వందనం, ఖిమత్స్యకార సేవలోఖి...లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తెలుగు దేశం ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. మెగా డిఎస్సీ తో టీచర్ ఉద్యోగాలు...పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేసారన్నారు. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టామని రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాం. ప్రజల ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయవంతం చేయడానికి సహకరించిన, పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నారూ.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కేవీ పల్లి జూన్ 12 ప్రభాతవార్త :**

మండలంలోని మహల్రాజు పల్లి క్రాస్ వద్ద చిత్తూరు కర్నూల్ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. కలకడ మండలం బాలయ్య గారి పల్లి పంచాయతీ ఎర్రయ్య గారి పల్లికి చెందిన ఆరి పుల్ల (40) గురువారం ద్విచక్ర వాహనంలో పీలేరు వెళుతుండగా ప్రమాదం జరిగింది ఈ సమయంలో ఎదురుగా వస్తున్న ఐచర్ లారీని తప్పించ పోయి ఎదురుగా వస్తున్న ఫార్చ్యూన్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిన్నారెడ్డప్ప తెలిపారు.

### యోగాంధ్రా పెయింటింగ్
## పోటీల్లో సిటిఎం విద్యార్థిని ప్రతిభ



**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**

జిల్లా స్థాయిలో జరిగిన యోగాంధ్రా పెయింటింగ్ పోటీల్లో సిటిఎం హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని బేబిహాసిని జిల్లా స్థాయిలో మొదటిస్థానం వచ్చినట్లు మండల యోగాంధ్రా ట్రైనర్ నరేష్ బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాయచోటిలో యోగాంధ్రా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో 18సంవత్సరాల లోపు బాలికల విభాగం పెయింటింగ్‌లో ఈ విద్యార్థిని ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. గతంలో మండలస్థాయిలో జరిగిన పోటీల్లో మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా మొదటిస్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 20న విశాఖ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొంటుందన్నారు. విద్యార్థిని ప్రతిభ పట్ల ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, పంచాయితీ కార్యదర్శి పవన్‌లు అభినందించారు.

## బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం



**గాలివీడు, జూన్ 12(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని పక్కిరెడ్డిగారిపల్లెలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రెడ్స్ సంస్థ వారు బాలకార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం పని చేయించుకోవడం నేరం జేజే ఆక్ట్ ప్రకారం ప్రమాదకర ప్రదేశాలలో 14 నుండి 18 సంవత్సరాల లోపల పిల్లలతో పని చేయించడం చట్టరీత్యా నేరం కావున బడిలో చదువుకోవాల్సి నవయస్సులో పిల్లలతో పనిచేయించడం నేరం కావున పిల్లలను తల్లిదండ్రులు బాగా చదివించాలని చదువు ద్వారానే పిల్లలు అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, కలందర్, న్యాయవాది కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది, రెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించిన డిఆర్ఓ



**రాయచోటి, జూన్ 12 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ప్రాజెక్ట్) డైరెక్టర్ వారి కార్యాలయాన్ని డిఆర్ ఓ మధుసూదన్ రావు ప్రారంభించారు. మన రాష్ట్రంలో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినందున రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో భాగంగా కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన మహిళ స్వశక్తి భవనం యందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ గురువారం ఉదయం 11:30 గంటలకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు మెప్మా ప్రాజెక్టు ఆఫీసు వైయస్సార్ కడప జిల్లా నుండి పరిపాలన సాగుతుండేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి మెప్మా కార్యక్రమాలను కూడా ఈ జిల్లా నుండి జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసుబాబు మాట్లాడుతూ... మెప్మా ఆఫీసు ఇక్కడకు రావడం వలన పట్టణంలోని పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఏర్పడిందని, ఈ మేరకు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు అమలు చేయాలని మెప్మా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం

**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణం, ఎర్రంరెడ్డి గుట్ట అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం విద్యాసంస్థల పునః ప్రారంభం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీలేరు మండల ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు స్వరూప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమాలు పిల్లల ప్రాథమిక విద్యాభ్యాసానికి బలమైన పునాది వేసే కార్యక్రమాలుగా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారి భవిష్యత్తు విద్యాభ్యాసానికి దిశానిర్దేశం చూపుతుందని చెప్పారు. ప్రస్తుతం విద్యారంగంలోని పోటీని దృష్టిలో ఉంచుకుని ఎంతో మంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపుకు మొగ్గుచూపుతుంటారన్నారు. అయితే, అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు తగిన శిక్షణనందిస్తూ, కేంద్రాల నాణ్యతను మెరుగుపరుస్తోందని ఆమె వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య కూడా ప్రైవేట్ పాఠశాలల స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ శాతాన్ని పెంపొందించడంతో పాటు, చిన్నారులకు గణితం, భాషా పాఠాలు, సామాజిక నైపుణ్యాలపై అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలతో పాటు తల్లిదండ్రులకు, అంగన్వాడీ కార్యకర్తలకు కూడా తెలియజేస్తూ, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల వైపు ఆకర్షితులయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె. చిన్నమ్మ, కళావతి, లక్ష్మీ దేవి, శాంత, గౌసున్నిసా, స్వర్ణ, సాహితీ, అఖిల, లీల తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పిల్లలకు చిన్న బహుమతులు, పాఠ్యసామగ్రి పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని పెంపొందించారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు, వారి తల్లిదండ్రులు

## తహసీల్దార్ బదిలి

**దువ్వూరు, జూన్ 12, ప్రభాతవార్త:**

దువ్వూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న అక్బర్ బాషాను జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న వై.సంజీవరెడ్డిని దువ్వూరు తహసీల్దార్‌గా నియమించారు. వీరిరువురు తహసీల్దార్ అక్బర్ బాషా శుక్రవారం రిలీవ్ అవుతున్నట్లు తెలిపారు. సంజీవరెడ్డి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

## యోగా చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




**బద్వేల్, జూన్ 12 ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కోట వీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలనందు యోగా కార్యక్రమము జరగడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతొట్టిగారిపల్లి వారు పాల్గొని ప్రతిరోజు కనీసము ఒక గంట అయినా వాకింగ్ సూర్య నమస్కారాలు సైక్లింగ్ మొదలు యోగా కార్యక్రమంలో నిర్వహించి అసం క్రమణ వ్యాధులైన బ్లడ్ ప్రెజర్,షుగర్ వ్యాధి గుండెకి సంబంధించిన వ్యాధులు కిడ్నీకి సంబంధించిన మొ "వ్యాధులను నివారించడానికి యోగా కార్యక్రమం ఎంతైనా ఉన్నారని పేర్కొనడమైనది. కావున రాష్ట్ర ప్రభుత్వముమరియు కేంద్ర ప్రభుత్వము జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొని ప్రతి ఒక్కరము ఆరోగ్య వంతులుగా ఉందురని పేర్కొనడమైనది అనంతరము విద్యార్థినులుతో యోగా కార్యక్రమంలో భాగంగా సైక్లింగ్, సైకిల్ ర్యాలీ నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె వినయ్ కుమార్ స్కూల్ హెడ్మాస్టర్ వెంకట్రామిరెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయురాలు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య ఏఎన్ఎం చెన్నమ్మ ఆశా కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ



**చిన్నమండెం, జూన్ 12 ప్రబాతవార్త :**

మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బొదిరెడ్డిగారి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం అవసరమైన విద్యాసామగ్రి స్కూల్ కిట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, పెన్సిల్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వంటి ఉపకరణాలు అందజేశారు. విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, గ్రామీణ విద్యకు తోడ్పాటుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ శివానాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కూటమి ఏడాది పాలన సంబరాలు

**రాజంపేట,జూన్ 11 ప్రభాతవా ర్త**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాజంపేటలో జోరుగా తెలుగు తమ్ముళ్లు సంబరాలు నిర్వహించారు. స్థానిక ఆర్అండ్ బి అతిథి గృహంలో పార్టీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పోలి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తామంతా ఐక్యంగా ఉంటామని, తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేవరకు పోరాడుతామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, గుణకల చిన్న, మురళి ఆచారి ,మాజీ ఎంపీపీ భువనబోయిన లక్ష్మీ నరసయ్య, లేపాక సర్పంచ్ నరసయ్య, మైనార్టీ నాయకుడు గండికోట గుల్జార్ భాష, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మేడా విజయ శేఖర్ రెడ్డి, పోలి సుబ్బారెడ్డి

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా
నందలూరు, ఓబులవారిపల్లె,
రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్
కడప జిల్లా
మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్,
మైలవరం, సికెదిన్నె, కొండాపురం
ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086